రాగం : బెహాగ్, యమన్‌కల్యాణ్‌ల మిశ్రమం
తాళం : చతురస్ర ఏక (క), కహరువా (హిం)

రచన : డా॥ సి. నారాయణరెడ్డి
సంగీతం : ఎం. చిత్తరంజన్
గానం : ఎం. చిత్తరంజన్

# 16. చిరునవ్వును పలికించే

ప॥ చిరునవ్వును పలికించే స్వరకల్పనలెన్నెన్నో

హృదయాలను ఒలికించే మృదు చిత్రణలెన్నెన్నో ॥చిరు॥

చ॥1 శిలలాగా పడి వున్నా తెలవారని బ్రతుకైనా

అగుపించక ఎగసిపడే ఆ స్పందనలెన్నెన్నో ॥చిరు॥

చ॥2 ఆ మాటే విషమైనా ఆ మనిషే వెగటైనా

కనిమాటున సాగించే కరచాలన లెన్నెన్నో ॥చిరు॥

చ॥3 వికసించిన ప్రతి కుసుమం ప్రకటించదు తన హృదయం

అరుదైన 'సినారె'పై ఆరాధనలెన్నెన్నో ॥చిరు॥